# ...షష్ఠీ దేవి.. ...

## సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019



షష్ఠీ దేవి.. 🙏

శ్రీ మాత్రే నమః

సంతానం లేనివారు షష్ఠీదేవిని వ్రత విధానమున పూజించిన వారికి సంతానం కలుగుతుంది.

షష్ఠీ దేవి ప్రకృతి దేవి యొక్క షష్ఠాంశ (ఆరవ కళ) వల్ల అవతరించినది గనుక ఆమెకు షష్ఠీదేవి అని పేరు వచ్చినది. ఈమె కుమార స్వామికి ప్రియురాలు. పిల్లలకి తరుచుగా అనారోగ్యాలు కలుగుతున్నా, ఆపదలు వస్తున్నా, బాలారిష్టాలు ఉన్నా షష్ఠిదేవి కధ విన్నా, చదివినా, వ్రాసినా షష్ఠిదేవి శిశువులకు పక్కనే ఉండి వారి ఆయువుని అభివృద్ధి చేస్తుంది. గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా షష్ఠిదేవి స్తోత్రం చదివితే పుత్రపౌత్రాభివృద్ధి కలుగుతుంది. సంతానం లేనివారు షష్ఠిదేవి స్తోత్రం శ్రద్ధగా పఠిస్తే దీర్ఘాయుష్మంతులు అయిన సంతానం పొందుతారు.

సృష్టిలోని చిన్నపిల్లందరికీ జన్మనిచ్చిన తల్లిగాక, కష్టాల నుంచి గట్టెక్కించి కాపాడే మరో తల్లి ఉంది. ఆమే షష్ఠీదేవి. ఈ దేవతకు సంబంధించిన కథ దేవీభాగవతం తొమ్మిదో స్కంధంలో వివరంగా కనిపిస్తుంది.

ప్రతి భాద్రపద శుక్లచవితిని వినాయక చవితి పండుగగా ఎలా చేసుకుంటారో అలాగే ప్రతి భాద్రపద శుక్లషష్ఠిని షష్ఠీదేవి పండుగగా కూడా జరుపుకోవటం సంప్రదాయంగా వస్తోంది. ఈ దేవత చరిత్రే ఓ విచిత్రంగా, గొప్పగా కనిపిస్తుంది. ప్రకృతి మాతలో ఆరో అంశగా ఈమె అవతరించిన కారణంగా షష్ఠీదేవి అని పేరు వచ్చింది. బ్రహ్మ మానస పుత్రిక అయిన ఈ దేవత యుద్ధసమయాలలో దేవతల సేనను నిరంతరం కాపాడుతూ దేవతలకు విజయం చేకూర్చిపెడుతున్న కారణంగా దేవసేన అని పేరు వచ్చింది. ఈ దేవసేన కుమారస్వామిని వివాహమాడింది. బాలబాలికలకు మంచి ఆయువును ఇచ్చి పెంపుడు తల్లిలా రక్షిస్తూ యోగమాయా రూపంలో పురిటింట్లో పిల్ల పక్కనే ఉంటుంది. పిల్లలకు అనారోగ్యం కలిగినప్పుడు తల్లిదండ్రులు ఈ దేవతను ఆర్తితో స్తుతిస్తే వారికి ఆరోగ్యాన్ని చేకూర్చిపెడుతుంది. దీనికి సంబంధించిన పూర్వకథ నొకదానిని కూడా దేవీభాగవతం పేర్కొంటోంది.

పూర్వం స్వాయంభువ మనువుకు ప్రియవ్రతుడు అనే ఓ కుమారుడు జన్మించాడు. ప్రియవ్రతుడు పెరిగి పెద్దయ్యాడు కానీ ఎందుకో ఆయనకు వివాహం మీదకు మనస్సు పోలేదు. నిరంతరం తపస్సుకే తన జీవితాన్ని అంకితం చేశాడు. అయితే బ్రహ్మదేవుడు కలగజేసుకొని గృహస్థాశ్రమ ప్రాముఖ్యాన్ని వివరించి ప్రియవ్రతుడికి మాలినీదేవి అనే కన్యతో వివాహం జరిపించాడు. అయితే ఆ దంపతులకు ఎంత కాలానికీ

సంతానం కలగలేదు. ఈ పరిస్థితిని గమనించిన కశ్యప ప్రజాపతి వచ్చి పుత్రకామేష్టి యాగాన్ని ప్రియవ్రతుడి చేత చేయించాడు. ఆ తర్వాత మాలినీదేవి గర్భవతి అయింది. ఓ శుభముహూర్తాన పండంటి బిడ్డను ప్రసవించింది. కానీ ఆ శిశువు మృతశిశువు. దాంతో ఆ దంపతులు ఎంతో శోకించారు. ప్రియవ్రతుడు మృతశిశువును తీసుకొని అడవిలోకి వెళ్ళాడు. అక్కడ అతడికి దుఃఖం ఆగలేదు. దారుణంగా విలపించాడు. అలా విలపిస్తూనే కూర్చున్నాడు తప్ప శిశువును ఖననం చేయటానికి పూనుకోలేదు. ఇంతలో ఓ దివ్యవిమానం అక్కడకు వచ్చి ఆగింది. ఆ విమానంలో నుంచి తెల్లని వస్త్రాలతో, పుష్పమాలికలతో ప్రకాశిస్తున్న ఒక దేవత అక్కడ నిలిచింది.

ప్రియవ్రతుడు ఆమెను చూసి శిశువును కిందకు దించి లేచి నిలుచొని నమ్కరించాడు. ఆమె ఎవరో? తన దగ్గరకు ఎందుకు రావల్సి వచ్చిందో చెప్పమన్నాడు. అప్పుడు ఆ దేవి తన విషయాలన్నింటినీ చెప్పింది. తాను ఆదిపరాశక్తిలోని ఆరో అంశనని, తన వివరాలన్నీ చెప్పి శిశువును చేతిలోకి తీసుకొని ఒళ్ళు నిమిరింది. ఆ బాలుడు కిలకిలా నవ్వుతూ జీవం పోసుకొని కళకళలాడాడు. పునరుజ్జీవితుడైన ఆ పిల్లవాడు సూరతుడు అనే పేరుతో పెరిగి పెద్దవాడవుతాడని, ఎంతో యోగ్యుడుగా ఉంటాడని గొప్ప కీర్తిని కూడా గడిస్తాడని షష్ఠీదేవి ప్రియవ్రతుడికి చెప్పింది. తాను పసిపిల్లలను నిరంతరం రక్షిస్తూ ఉంటానని, అయితే కర్మవిపాకం బలీయమని పూర్వజన్మలో

చేసుకున్న కర్మం ప్రకారం ఎవరికైనా కష్టాలు రాసుంటే వాటిని తప్పించటం అంత సులభసాధ్యం కాదంది. అలాకాక మరి ఏ ఇతర కారణాంతరాల వల్లైనా శిశువులకు కష్టాలు కలిగితే వాటిని తాను తొలగిస్తానని చెప్పింది.

ప్రియవ్రతుడు రోదిస్తూ ఉండటాన్ని పక్కనే మృతశిశువు ఉండటాన్ని చూసి తాను తట్టుకోలేక అలా వచ్చానని చెప్పింది. ఆ తర్వాత ఆమె ప్రియవ్రతుడికి తిరిగి బతికిన బిడ్డను ఇచ్చి అంతర్థానమైంది. అప్పటినుంచి ప్రతినెల శుక్లషష్ఠినాడు అందులోను భాద్రపద శుక్లషష్ఠినాడు ప్రియవ్రతుడు షష్ఠీదేవికి పూజలు జరిపించటం ప్రారంభించాడు. పురిటిళ్ళల్లో ఆరో రోజున, పదకొండో రోజున, అన్నప్రాసన రోజున ప్రతి శుభకార్యం సందర్భంలోను షష్ఠీదేవి పూజలుచేయటం ఆనాటినుంచే మొదలైంది. సాలగ్రామంలోనో, మంగళకలశంలోనో, వటవృక్షం మూలనో షష్ఠీదేవిని ఆవాహన చేసి పూజలు జరిపిస్తారు. పుష్పాలతోను, షోడశ ఉపచారాలతోను పూజచేసి నైవేద్యం పెడతారు. ఇలా పూజలు చేసినవారి ఇంట శిశువులకు మంచి ఆరోగ్యమే కాక పెద్దవారికి కూడా సుఖభోగాలు ప్రాప్తిస్తుంటాయన్నది నమ్మకం. పిల్లలను తల్లిలా కాపాడే ఓ ప్రత్యేక దేవత షష్ఠీదేవి గురించి దేవీభాగవతం వివరిస్తోంది.

శ్రీ సుబ్రహ్మణ్య కుటుంబిన్యై నమః

## ధ్యానం :

శ్రీమన్మాతరమంబికాం విధి మనోజాతాం సదాభీష్టదాం
స్కందేష్టాం చ జగత్ప్రసూం విజయదాం సత్పుత్ర సౌభాగ్యదాం .
సద్రత్నాభరణాన్వితాం సకరుణాం శుభ్రాం శుభాం సుప్రభాం
షష్ఠాంశాం ప్రకృతేః పరాం భగవతీం శ్రీదేవసేనాం భజే ..

షష్ఠాంశాం ప్రకృతేః శుద్ధాం సుప్రతిష్ఠాం చ సువ్రతాం .
సుపుత్రదాం చ శుభదాం దయారూపాం జగత్ప్రసూం ..
శ్వేతచంపక వర్ణాభాం రక్తభూషణ భూషితాం .
పవిత్రరూపాం పరమాం దేవసేనాం పరాంభజే ..

## అథ శ్రీషష్ఠీదేవి స్తోత్రం

స్తోత్రం శృణు మునిశ్రేష్ఠ సర్వకామశుభావహం .
వాంఛాప్రదం చ సర్వేషాం గూఢం వేదే చ నారద ..

## ప్రియవ్రత ఉవాచ:

నమో దేవ్యై మహాదేవ్యై సిద్ధ్యై శాంత్యై నమో నమః .
శుభాయై దేవసేనాయై షష్ఠీదేవ్యై నమో నమః .. 1..

వరదాయై  పుత్రదాయై ధనదాయై నమో నమః .

సుఖదాయై మోక్షదాయై చ షష్ఠీదేవ్యై నమో నమః .. 2..

సృష్ట్యై షష్ఠాంశరూపాయై సిద్ధాయై చ నమో నమః .

(var  శక్తిషష్ఠీస్వరూపాయై)

మాయాయై సిద్ధయోగిన్యై షష్ఠీదేవ్యై నమో నమః .. 3..

పరాయై పారదాయై చ షష్ఠీదేవ్యై నమో నమః .

సారాయై సారదాయై చ పరాయై సర్వకర్మణాం .. 4..

బాలాధిష్ఠాతృదేవ్యై చ షష్ఠీదేవ్యై నమో నమః .

కల్యాణదాయై కల్యాణ్యై ఫలదాయై చ కర్మణాం .. 5..

ప్రత్యక్షాయై చ భక్తానాం షష్ఠీదేవ్యై నమో నమః .

పూజ్యాయై స్కందకాంతాయై సర్వేషాం సర్వకర్మసు .. 6..

దేవరక్షణకారిణ్యై షష్ఠీదేవ్యై నమో నమః .

శుద్ధసత్త్వస్వరూపాయై వందితాయై నృణాం సదా .. 7..

హింసాక్రోధవర్జితాయై షష్ఠీదేవ్యై నమో నమః .

ధనం దేహి ప్రియాం దేహి పుత్రం దేహి సురేశ్వరి .. 8..

ధర్మం దేహి యశో దేహి షష్ఠీదేవ్యై నమో నమః .

భూమిం దేహి ప్రజాం దేహి దేహి విద్యాం సుపూజితే .. 9..

కల్యాణం చ జయం దేహి షష్ఠీదేవ్యై నమో నమః .

## .. ఫలశ్రుతి ..

ఇతి దేవీం చ సంస్తూయ లేభే పుత్రం ప్రియవ్రతః .. 10..

యశస్వినం చ రాజేంద్రం షష్ఠీదేవీప్రసాదతః .
షష్ఠీస్తోత్రమిదం బ్రహ్మన్యః శృణోతి చ వత్సరం.. 11.
అపుత్రో లభతే పుత్రం వరం సుచిరజీవినం .
వర్షమేకం చ యా భక్త్యా సంయత్తేదం శృణోతి చ .. 12..
సర్వపాపాద్వినిర్ముక్తా మహావంధ్యా ప్రసూయతే .
వీరపుత్రం చ గుణినం విద్యావంతం యశస్వినం .. 13..
సుచిరాయుష్మంతమేవ షష్ఠీమాతృప్రసాదతః .
కాకవంధ్యా చ యా నారీ మృతాపత్యా చ యా భవేత్ .. 14..
వర్షం శృత్వా లభేత్పుత్రం షష్ఠీదేవీప్రసాదతః .
రోగయుక్తే చ బాలే చ పితా మాతా శృణోతి చేత్ .. 15..

మాసం చ ముచ్యతే బాలః షష్ఠీదేవీ ప్రసాదతః .

.. ఇతి శ్రీబ్రహ్మవైవర్తే మహాపురాణే ఇతిఖండే
నారదనారాయణసంవాదే
షష్ఠ్యుపాఖ్యానే శ్రీషష్ఠీదేవిస్తోత్రం సంపూర్ణం ..